1983-84లో భారతదేశంలో సుమారు 72000 టన్నుల పురుగుల మందులు వాడారుట రెండు దశాబ్దాల ముందు వాడకం 2000 టన్నులు మించి లేదుట ఆరవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకి పురుగు మందుల వినియోగం 115000 టన్నులు కాగలదని అంచనాలు వెయ్యబడ్డాయి. ఇటీవలే భోపాల్‌లో కీటకాలమీద ప్రయోగించే రసాయనాలని తయారు చేసే ఫాక్టరీనుంచి వెలువడిన విషవాయువు ఊహకి అందనటువంటి బీభత్సాన్ని కలిగించింది. వేలమంది మరణించారు. ఇంకా ఎందరో భయంకరమయిన బాధలకి గురు అయ్యారు. దీనివలన పురుగు మందులకి సంబంధించిన సమాచారం మీద ఆసక్తి కొంచెం అధికం అయినదనవచ్చు. కొంత కాలం కింద భారత ప్రభుత్వంవారు కొన్ని రకాల పురుగుల మందుల తయారీ మీద ఆంక్షలని తొలగించారు. డి. డి. టి., బి. హెచ్. సి. వంటి మందులని పాశ్చాత్యదేశాలలో ఉత్పత్తి చెయ్యటం లేదుకాని వాటిని భారత దేశంలో ఉత్పత్తి చెయ్యటానికి ప్రభుత్వం వారు ఒప్పుకున్నారు ఫాస్‌ఫరస్ ఉన్న రసాయనాలు మనుష్యులకి తీవ్రమయిన అస్వస్థతలని కలిగిస్తాయని తెలిసికూడా పాశ్చాత్య దేశాలలోనే వాటి వాడకాన్ని నిరోధించటం లేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో వాడే ఫాస్ఫరస్ పురుగు మందులు ప్రపంచంలో ఉన్న మానవుల కన్నా పదిహేను రెట్ల మందిని చంపగలదని అంచనాలు వెయ్యబడ్డాయి. అక్కడే ఇంత అశ్రద్ధ ఉంటే భారత దేశం సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. పురుగుల మందుని కొనేవారు గ్రామ ప్రాంతాలలో అధికంగా ఉంటారు వీరిలో ఎందరికో వాటి దుర్గుణాలని గురించి అంత బాగా తెలీదు. వీటి వలన ఎన్నో రకాల ప్రమాదాలు జరిగినా వాటి వార్తలు అంతగా బయటపడకపోవచ్చు. ఈ మధ్యనే అమెరికా సంయుక్త రాష్ట్రంలో పశువులకి, పందులకి పెట్టే ఆహారం విషయమయి భయాందోళనలు కలుగుతున్నట్లు వార్తలు తెలపుతున్నాయి మనుష్యులు ఏమి తింటున్నారో చెప్పటానికే కష్టంగా ఉంటోందని నిపుణులే అంటున్నారు పురుగుల మందుల తయారీ, పంపకం, వాడకం-వీటితో సంభవించే ప్రమాదాలని గురించి జనసామాన్యానికి మరింతగా తెలుపటం ఎంతయినా అవసరం.

సిక్కు అర్చకుల రాజకీయాలు

అకాలీ దళానికి పనితా విభాగం ఒకటి ఉంది. దీనిని ఇస్త్రీ అకాలీదళ్ అంటున్నారు (ఇస్త్రీ, ఇన్‌స్పెక్షన్‌లాగ) ఈ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ రాజిందర్ కౌర్ ఇటీవలే అకాల్‌తక్త్ అర్చకులు ప్రవర్తనపట్ల అసంతృప్తిని తెలుపుతూ ఒక ప్రకటన చేశారు. బంగారు గుడిని అర్చకులకి తరిగి ఇచ్చివేసే ముందు ప్రభుత్వం వారు మూడు షరతులు పెట్టారు: ఒకటి, ఆలయం ఆవరణలో రాజకీయ కార్యక్రమాలు తగవు; బంగారు గుడికీ, రామ్ దాస్ సెరాయి-గురునానక్ నివాస్‌ల మధ్య రోడ్ ముసిసిపాలిటీ రోడ్‌గా పరిగణించబడుతుంది; ఈ భవనాలలో ఏ సిక్కు సంఘం యొక్క కార్యాలయమూ ఉండటానికి వీలు లేదు. ఈ షరతులని సిక్కు అర్చకులు ఏ మాత్రం పట్టించుకుంటున్నట్లు లేదని డాక్టర్ కౌర్‌తో సహా ఇంకా ఇతరులూ అనుకుంటున్నారు. పాట్నాలోని సిక్కు తక్త్ అధిపతి అయిన జథేదార్ మాన్‌సింగ్ అమృతసర్ అర్చకులని విమర్శిస్తూ ప్రకటనలు చేశారు. సిక్కులకి దేశంలో అయిదు తక్త్‌లు ఉన్నాయి. అమృతసర్, ఆనందపూర్, దందమాసాహెబ్ తక్త్‌ల అర్చకులు తక్కిన రెండింటిని గౌరవించకుండా తామే అందరికన్నా అధికుల మన్నట్లు ప్రవర్తిస్తున్నారని సిక్కులే అనుకుంటున్నారు. పాట్నా, నాందేడ్ తక్త్‌ల అధిపతులని సంప్రదించకుండా కొన్ని నిర్ణయాలు తీసుకోనబడ్డాయిట. జథేదార్ మాన్‌సింగ్ ఈ పరిణామాన్ని ఖండించారు. భారతదేశంలో చీలికలూ, పేచీలూ లేని మత సంస్థలు లేవనిపిస్తుంది. భారతదేశంలోనేగాదు ప్రపంచం అంతటా ఇదే పరిస్థితి కనపడుతూఉంటుంది. అయితే, భారతదేశంలో ఉన్నన్ని మతాలు ఇంకెక్కడా ఉండకపోవచ్చు. అంతేకాకుండా, ఇక్కడ మతాల మధ్య శాంతియుత సహజీవనం ఉండాలని బోధించిన మహానుభావులు ఎందరో జన్మించారు గురునానక్ ఇటువంటి ప్రవక్తలలో ఒకరే ఆయన మతానికి చెందినవారుగా పరిగణించబడే వారు కొందరు నేడు హైందవులతో వైరం పెంచుకుంటున్నారు. ఇది ఒక విషాదకరమయిన పరిణామం అనక తప్పదు.

రాజకీయ సుడిగుండంలో తుపాను సహాయానికి గండం

నవంబరులో నెల్లూరు జిల్లాలో సంభవించిన పెనుతుపాను దాడితులకు సహాయంగా రాష్ట్రప్రభుత్వం 431 లక్షలు విడుదల చేసిందని, ఇందులో తుపానువల్ల దెబ్బతిన్న కుటుంబాలకు సహాయంగా 280 లక్షల 75 వేలు, ఉపసంహరించుకోబడిన వ్యక్తుల సమీపబంధువులకు చెల్లించిన ఎక్స్‌గ్రేషియా 19 లక్షల 6 వేల రూపాయలు చెల్లించినట్లుగా వార్త

తుపాను సంభవించింది నెల్లూరు జిల్లాలో. ఊళ్లకు ఊళ్లే దుడిపెట్టుకొని పోవటం, ఈ విలయ విధ్వంస కాండలో, ఈ జల ప్రళయంలో ఎందరో అభాగ్యులు విగతజీవులు కావటం, తినానికి ఎందరో జల సమాధియయి పశువులు అష్టదిక్కులకు కొట్టుకుపోయి గూడూరు మొదలు తుపానుకు తీరప్రాంతమంతా స్మశాన సదృశంగా అయింది. జిల్లాలో సహాయక కార్యక్రమాలు, మరమ్మత్తు పనులు చురుకుగా సాగుతూండడం కూడా కాదనలేని సత్యాలే.

కానీ ఈ తుపానులో సర్వస్వం కోల్పోయిందెవరు? సర్వస్వం కోల్పోయి ఆలమటించిపోతూన్న దెవరు యథార్థానికి భిన్నంగా ఈ తుపాను సహాయాన్ని అందుకుంటూన్న దెవరు? కొన్ని గ్రామాలను యింకా గుర్తించి సహాయమందించటం జరుగలేదు. కొన్ని చోట్ల అందించటానికి మనుష్యులు లేరు. గ్రామాలకు గ్రామాలే నీళ్ళలో మునిగి వున్నాయి. ఎక్కడనట్టిన విగతజీవాలయిన మానవ, పశు కళేబరాలతో దుర్గంధ భూయిష్టంగా మరుభూమిలా కానవచ్చే ప్రదేశాలు. ఈ ప్రాంతాలు యథార్థానికి సహాయము అందించాల్సినవి.

గూడూరు టవున్‌లో కొంత భాగం, గూడూరు తాలూకాలో నేషనల్ హైవేపక్క రొడ్డుకు పడమరభాగంలో తీరానికి దూరంగా యున్న గ్రామాలు ముఖ్యంగా పైదావురం, పిర్కా, రావూరు తాలూకా, పొదలకూరు, ఆత్మకూరు, నెల్లూరుకు పశ్చిమభాగంలోని ప్రాంతాలకు పెద్దగా తుపానుతాకిడి తగలలేదని అయినా యిక్కడి రాజకీయాలు సుడిగుండంలా తిరుగుతున్నాయని. చోటా నాయకులు, దళారులు, కొందరికాచో దీంట్లో కూడా జోక్యం చేసుకొని తమ అధికారతను ఆత్రత పడపాటాన్ని ప్రదర్శించే అవకాశాలు కలుగుతున్నాయని భావింపబడుతోంది. గ్రామాదికార్ల వ్యవస్థ దెబ్బతో యీ కార్యక్రమాలు అవాదరగా యిష్టారాజ్యంగా సాగే అవకాశం ఏర్పడిందని వాపోయేవాడు లేకపోలేదు.

పడిపోయిన యిండ్లకు పూర్తిగా అయితే రు. 250/- పాక్షికంగా అయితే రు. 75/- పద్నాలుగున్న ప్రతి కుటుంబానికి 30 కేజీల బియ్యం యివ్వాలన్నది ఒక నిర్ణయమని. అలాంటప్పుడు ఆ విధంగా జరిగకుండా ఈ పంపకాల్లో చాలా అవందరలు జరుగుతున్నాయని. నిజంగా తుపానులో దెబ్బతిన్న బాధితులకు సహాయం సరిగా అందటములేదని. దళారీకాల ఒత్తిడులు. పలుకుబడులు చోటుచేసుకుంటున్నాయని. కొన్ని గ్రామాలలో అయితే యిక్కడ తుపాను తాకిడి పెద్దగా లేకున్నా ఇస్తే అందరికీ యివ్వాల లేకుంటే హామీదారుని గోడవపడటంతో ఆ ధాటికి తట్టుకోలేక అక్కడ అందరికీ. యిండ్లు పడినా, పడకపోయినా, మిద్దెయిల్లు అయినా పూరియిల్లు అయినా డబ్బు బియ్యం, గుడ్డలు అందజేయటం జరిగిందని. కొన్ని పైకి గనులున్న గ్రామ ప్రాంతాలలో అయితే నిలిపివేసి. యిండ్లు మనుష్యులులేని చోట్లకూడా డబ్బు పూర్తిగా యివ్వటం జరిగిందని, యిది ఖరీదైన చోట అధికారులలో కొట్లాట, గిలాలా, గొడవ చెలరేగుతున్నదని. ఈ విధంగా పీనుగు మీద పిండాకూడులాగ అక్కడ అభాగ్యుల ఆక్రందనలు వింటూ యిక్కడ తుపాను డబ్బుకోసం, విందు భోజనాలకొరకు ఎగబడిరావటం ఎంతవరకు న్యాయమని, అవేదన కానవస్తోంది.

ఎదో ఉచితంగా ప్రభుత్వం యిస్తుంటే మధ్యన మీ శెండుకని సవాళ్ళుకొట్టేవారు, వారి నెదుర్కోలేని కొందరు అధికారులు, దీంట్లో రాజకీయాలు ప్రవేశపెట్టి తమ వల్లం గడుపుకోవాలని చూచే అనధికారులు, నానాగందరగోళం సృష్టిస్తున్నారని. ఇది ఎన్నికలసమయం కాబట్టి అందరి వాదనలకు బలం సమకూరుతున్నదని భావింపబడుతోంది.

ఈ రాజకీయాల సుడిగుండంలో అసలు నిజమయిన తుపాను దాడితులకు అందించే సహాయానికి గండం యేర్పడగలదని మరి కొందరు భయపడడం కనిపిస్తోంది.

—వేపకొమ్మ గోపాలరావు

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

94 వ సర్గ

విధవా హతపుత్రా శ్చ క్రోశంత్యో హతబాంధవాః
రాక్షస్య స్వహ సంగమ్య దుఃఖార్తాః ప్ర్యదేవయన్ 5

పతులు చచ్చిన పతులు, కొడుకులు చచ్చిన తల్లులు, చుట్టాలు చచ్చినవారు అక్కడ కలుసుకుని మోపిస్తూ ఏడవనారంభించారు.

—: ఎందుకు వెళ్ళింది? :—

కథం శూర్పణఖా వృద్ధా తరాణా నిర్ఘృణోదరీ
ఆసాదనవనే రామం కందర్ప సమరూపిణమ్ 6

అశూర్పణఖ అన్ని ఉడిగిపోయిన అవ్వ. కందలాంటి నడుము. బుంగలాంటి పొట్ట ఉన్న కురూపి ఆ అడవిలో మన్మథాకారుడైన రాముడి వద్దకు ఎందుకు వెళ్ళింది?

సుకుమారం మహాసత్వం సర్వభూత్ పే రతం
తం దృష్ట్వా లోకనిర్వ్యాపా హీనరూపా ప్రకామితా 7

సుకుమార సుందర శరీరుడు, గంభీరుడు, మేదుసారుడున్ను సర్వజీవ క్షేమం కడుడు అయిన ఆ రాముణ్ణి చూసి యీ నీచురాలు, లోకానికి చికాకు కల్గించే అనాకారి మోహించడమేమిటి?

కథం సర్వగుణైర్జుష్టా గుణవంతం మహౌజసం
సుముఖం దుర్ముఖీ రామం కామయామాస రాక్షసీ 8

గుణం అంటే ఎలాటిదో - అలాటి దుష్టురాలు. నికృష్టురాలు వికారమైన మొగముతో అందంగా రాకాని అయిన ఆ చుప్పనాతి గుణాభిరాముడు, దివ్యతేజస్కుడు, సుముఖుడున్ను అయిన రాముణ్ణి మోహించడ మేమిటి?

[సశేషం]

తెలుగు

విపరణ

అర్యా, అదిలాబాద్‌లో బహిరంగ సభ అనంతరం అపద్ధర్మ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి రామారావు పత్రికలవారితో మాట్లాడుతూ జనతా చీలిక, పంచిలు రాష్ట్ర ప్రజలకు సబ్సిడీ ధరలకు పంచిణీ గురించి అవాస్తవిక ప్రకటన చేసియున్నారు. జనతా చేనేత వస్త్రములు కేంద్రప్రభుత్వం 1976, 76 నుండి ప్రవేశ పెట్టబడినది. అప్పట్లో చ.మీ 1కి రు. 1.10 సబ్సిడీతో ప్రారంభించిన పథకము నేడు అదే జనతా వస్త్రములకు చ.మీ. 1కి రు. 2.00 చొప్పున సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఉదాహరణకు జనతా రంగుదీర ప్రాథమిక చేనేత సహకార సంఘంనుండి ఆప్కో రు. 25-95లకు సేకరణ చేస్తుంది. దానికి ఆప్కో అర్హులకు లాభము రు 2.75లు కలుపుతుంది. అపుడు జనతా చీరకిట్టింపు ధర రు 28-70లు అవుతుంది. సేకరణ ధరపై కేంద్రం 49శాతం (అనగా 12.80లు) సబ్సిడీ యిస్తుంది. రాష్ట్రప్రభుత్వం శేషం 6 శాతం అనగా రు. 1.55లు మాత్రం ఇస్తుంది. కేంద్రం ఇచ్చే 49 శాతంను 20 శాతంగానూ, రాష్ట్రప్రభుత్వం ఇచ్చే 6 శాతంను 30 శాతంగానూ వక్రీకరించి ప్రకటనలు చేస్తూ ముఖ్యమంత్రి ప్రజలను నమ్మించబడుతున్నారు. మన రాష్ట్రంలో 1,27,78,149 పన్నెండ్లు ఉన్నవని పౌర సరఫరా శాఖామంత్రిగారు ప్రకటించియున్నారు. ఇపుడు రామారావు గారు 9,75,000 మందికి మాత్రమే జనతా వస్త్రములకు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని. ఉదాహరణకు జనతా రంగుదీర ప్రాథమిక చేనేత సహకార సంఘంనుండి ఆప్కో రు. 25-95లకు సేకరణ చేస్తుంది. దానికి ఆప్కో అర్హులకు లాభము రు 2.75లు కలుపుతుంది. అపుడు జనతా చీరకిట్టింపు ధర రు 28-70లు అవుతుంది. సేకరణ ధరపై కేంద్రం 49శాతం (అనగా 12.80లు) సబ్సిడీ యిస్తుంది. రాష్ట్రప్రభుత్వం శేషం 6 శాతం అనగా రు. 1.55లు మాత్రం ఇస్తుంది. కేంద్రం ఇచ్చే 49 శాతంను 20 శాతంగానూ, రాష్ట్రప్రభుత్వం ఇచ్చే 6 శాతంను 30 శాతంగానూ వక్రీకరించి ప్రకటనలు చేస్తూ ముఖ్యమంత్రి ప్రజలను నమ్మించబడుతున్నారు. మన రాష్ట్రంలో 1,27,78,149 పన్నెండ్లు ఉన్నవని పౌర సరఫరా శాఖామంత్రిగారు ప్రకటించియున్నారు. ఇపుడు రామారావు గారు 9,75,000 మందికి మాత్రమే జనతా వస్త్రములు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని. ఇదీ తెలుగుదేశం ప్రజల సందేశపు పరకం. అబద్ధాలవద్ద తగినన్ని జనతా చేనేత వస్త్రములు నిల్వలు ఉన్నవో లేవో తెలుసుకోకుండా హడావిడిగా ఎన్నికల ఎత్తుగడలలో భాగంగా జనతా చేనేత వస్త్రములు పథకం. ఇదిగాక బడిపిల్లలకు మధ్యాహ్న భోజనంపథకం 1982నవంబరు 14వ తేదీన అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం ప్రవేశ పెట్టగా ఆ పథకం తనదేనంటున్నది ఈ ప్రభుత్వం ఆలోచించండి తెలుగుసోదరీ సోదరులారా తెలుగుదేశం పరిపాలనలో ప్రవేశ పెట్టబడినబలహీనవర్గ ప్రజల సంక్షేమ కార్యక్రమములు నేతి బీరకాయలో నెయ్యి ఎంతవున్నదో తెలుగుదేశం ప్రభుత్వపరికాలలో సంక్షేమం అంతే ఉన్నది. "పెదుగులోటకూరలోని పెదుగు" ఉన్నదందుగానే తెలుగుదేశం ప్రభుత్వం నకు చేనేత మరియు బలహీనవర్గ ప్రజలపై అభిమానం రూపిఅంటేఉన్నది. రామారావు గారి మాటలకు తెలుగు సోదరీ సోదరులు తిలుప ఎంతవరకు ఇవ్వాలో ఆలోచించ కోడచున్నాము.

టి. సింహాచలం కార్యదర్శి, జిల్లా చేనేత వారి కాంగ్రెసు. (ప. గో. జిల్లా), పీర వాసరం-534245.

ప్రజలమీద వాత్సల్యం

అర్యా, గాంధీజీ నెహ్రూజీల ఆశయాలకు అనుగుణంగా భారతజాతి భవిష్యత్తు శీర్చిదిద్ది, భారతదేశ పరిపాలన కొనసాగిస్తున్న మన ప్రియతమ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ తన అంగరక్షకులే కాల్చి వధించగా దేశవిదేశ ప్రజలందరికి ఆశ్చర్యకరమే కాదుండా చాలా దురదృష్టకరమైన విషయం.

ఆనాడు అల్లూరి సీతారామరాజును పరదేశీయులు దారుణంగా కాల్చివంపిచేశారనాడు ఎన్ని గుండెలు తల్లిడిల్లలే దారుణంగా చంపడం ఎన్నడూ కనివిని ఎరుగని సంఘటన. ఆమె మనకు లౌకికంగా దూరమైన ఆమె ఆశయాలు మాత్రం మనలను విడనాడవు.

ఆర్థికంగా వెనుకబడిన వారికి, బలహీన వర్గాల ప్రజలకు ఆమె చేసిన కృషి మరువలేనిది. పరిపాలనలో ఆమెకు ఉన్న నేర్పు, నైపుణ్యం, సమయస్ఫూర్తి మరి యెవ్వరికి లేవు. అటువంటి నేతారిని కోల్పోయిన మనం ఎంతో దురదృష్టవంతులం. ప్రజల క్షేమంకోసం నేను నివం త్రాగడానికైనా సిద్ధం. కానీ నేను ప్రజలకు అమృతాన్ని పంచిపెడతాను అని మెదక్ బహిరంగసభలో శ్రీమతిగాంధీ మాట్లాడ్డం. ఒరిస్సా బహిరంగసభలో "నా ప్రజల సేవకేస్తూ మరణించడం నాకు గర్వకారణం, నా ప్రాణం పోయినప్పుడు నా రక్తపు ప్రతిబిందువూ దేశాన్ని బలపరుస్తుంది" అనటం ఆమెకు ప్రజలపైగల వాత్సల్యం ఎట్టువంటిదో తెలుస్తుంది.

కె. శ్రీనివాస్, తోటవారివీధి, రామచంద్రపురం, (తూగో)

అర్థరహితం

అర్యా విప్లవరంగంలోకి ప్రవేశించి దశాబ్దం పైబడినా ఇప్పటికీ నటుడిగా కృష్ణ నెట్టుకున్నది చాలా తక్కువ. అయినా అతనికి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్రస్థానం ఉన్నది. కర్మఠగా, పంపిణీదారుగా, కర్మాతల శ్రేయస్సు కోరే వాడిగా, తన మందిరంలోనే సిబ్బందికైనా మనస్సుతో తనకంటూ ఒక విశిష్టస్థానం కలిగి ఉన్నాడు. ఏ రంగంలో అడుగు పెట్టినా ధైర్యం, చిత్తశుద్ధి అనే ఆయుధాలతో దూసుకుపోయి విజయలక్ష్మిని వరించగల మగడిడుపు హీరో కృష్ణ. జ్యోతిష్కుల మాటలువిని చెవులకు లోలాకులు, రాత్రి సమయములందు చీర కట్టుకొనుటవంటి విదూషక చేష్టలతో నవ్వులపాలైన శ్రీ రామారావు కృష్ణ కాంగ్రెస్(ఐ)లో చేరుట అడియంగా అనటం అర్థరహితం. హాస్యాస్పదం. మాట అనే ముందు జాగ్రత్తగా ఆలోచించి హుందాగా అనటం శ్రీ రామారావుకు ఈ జన్మలో రాదు.

ఎనుమర్తి మోహనరావు కృష్ణనగర్, విజయవాడ 520007.

కరువుప్రాంతాలు — ప్రయివేటు కాలేజీలు

అర్యా, ఆంధ్రరాష్ట్రంలో ఈ సంవత్సరము ఎన్నడూ లేని కరువు ఏర్పడింది. విద్యార్థులందు ఫీజులు మాఫీ అని పదేపదేగా చెప్పి. ఎన్నికలయున్నాయి కాబట్టి చిరకు కాలేజీలను విద్యార్థులనుండి ఫీజులు వసూలు చేయవద్దని ఆదేశించినారు. ఈ విధంగా నష్టపోయిన ప్రయివేటు కాలేజీలకు ఫీజులు ప్రభుత్వమే చెల్లిస్తుందని కూడా తెలిపినారు.

అయితే ఈ ప్రభుత్వము ఒకటి గుర్తుంచుకోవాలి. 1982 - 83 విద్యా సంవత్సరములో కరువు ప్రాంతాలకు రాయితీ యిచ్చినా. ఫీజులను యింతవరకు ఏ కాలేజీలకు యివ్వలేదు. ఆ పైకము యివ్వనప్పుడు ఈ సంవత్సరములో ప్రభుత్వము పైకముకట్టిస్తుందని నమ్మకమేమిటి?

1983-84 లో అర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు యివ్వవలసిన అర్థజీతము పైకము యింతవరకు ప్రభుత్వము కాలేజీలకు చెల్లించలేదు. మరి దీని విషయము ఏమిటి?

1984-85లో కరువుప్రాంతాల్లో ఫీజులు మినహాయింపు చేసి విద్యార్థులు మెప్పబడినందేగాని, కాలేజీలకు పైకము యివ్వడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో మరి! వివరాలన్నీ డిసెంబరులోగా జిల్లా విద్యాధికారికి పంపమన్నారు. కాలేజీలు ఈ వివరాలన్ని పంపుతాయి. పంపిన తర్వాత దర్యా ఏమిటి?

అందుకొరకు ఈ పద్దుక్రింద విడుదల చేసిన మూడుకోట్ల రూపాయలను తక్షణమే 1982-83, 1983-84 సంవత్సరాలలో కాలేజీలకు యివ్వవలసిన పైకము యిచ్చి చేస్తే చేసేదేమెంట్లు అధ్యాపకులకు జీతాలు యివ్వగలుగుతారు. కాలేజీలు సవ్యంగా జరపడానికి వీలవుతుంది.

కావున ప్రభుత్వమువారు ఈవిషయము పరిశీలించి, తక్షణమే కాలేజీలకు డబ్బు విడుదల చేయమని మనవి.

డాక్టరు రాయసం దత్తస్వామి, ప్రిన్సిపల్, శ్రీ నీలం సంజీవరెడ్డి కాలేజి, వెలుగోడు - 518688.

ఒక పరిశీలన

అర్యా, మన భారతదేశ చరిత్రలో ఈ 20వ శతాబ్దంలో రెండు పరి సంఖ్యలు చిరకాలకి వచ్చిన సంవత్సరములు, "అ పరి" సంఖ్యలు వచ్చిన కారణములు మనకు కలిసివచ్చలేదు అనిపిస్తున్నది.

మన. దివంగత ప్రధానులు ముగ్గురూ 1964, 1966, 1984 పరి సంఖ్యలు వచ్చిన సంవత్సరములనే మరణించారు. అదే విధంగా వారు మరణించిన తేదీలు కూడా [మే-27, జనవరి-11, అక్టోబరు-31] పరి సంఖ్యలు కావిని అయినవి.

ఇంకొక అంశము ఏమంటే మన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తాతిపర దాహాదీ ఇద్దరూ హత్యకు గురైన వారు. వారు హత్యకు గురైన సంవత్సరములు రెండూ 4, 8 అంకెలతో కలిసి వచ్చినవే. ఇందిరాగాంధీ హత్య జరిగినది 84లోకాగా, బాపూజీహత్య 48లో జరిగినది ఈ 4,8 అంకెలు కలిసిన సంవత్సరములు మన దేశానికి ఈ శతాబ్దంలో చాలా ప్రమాదాన్ని తెచ్చి పెట్టాయి.

మూర్తి శివప్రసాద్, తండ్రి మూర్తి వెంకట రాజేశ్వర అవధాని. ఇంటి నెం. 41-15-11. నల్లగేటు, కృష్ణలంక, విజయవాడ-520 013.

విశ్వశాంతి మాత

అర్యా! మహాత్మాగాంధీ "భగవద్గీతను" ఆదర్శ గ్రంథముగ పెట్టుకొని స్వాతంత్ర్యమునకై పోరాడి విజయము సాధించినందున మనము గాంధీగారిని "రాష్ట్రపిత"గా గుర్తించి సంబోధించుచున్నాము.

మహాత్మగాంధీగారు భారతీయసంస్కృతి నియమములను తు. చ. తప్పక పాటించి, ఆచరించినాడు. అందువలన వారికి "జాతిపిత" నామము సార్థమైనది.

శ్రీమతి ఇందిరాగాంధీగారు భారతీయ సంస్కృతి నియమములకే కట్టుబడి నడుచుకొనలేదు. వారు విదేశస్త్రీని తనకు కోడలుగా తెచ్చుకొన్నారు. విశ్వశాంతికి అనుకూలముగా నడుచుకొనినారు. అందుచేత శ్రీమతి ఇందిరాగాంధీగారిని "విశ్వశాంతి మాతగా" అని అందుము.

ఏనుపులేటి నగధరాజులు స్పెషల్ ఎక్సిక్యూటివ్ మెజిస్ట్రేటు. 8/18 పాత ఇందూర్‌వాలా చాల్. సయాసీరోడ్, బొంబాయి - 400 025.

బ. దరు కొపరేటివ్ అర్బన్ బ్యాంకుచే సైకిళ్ల పంపిణీ

బందరు డిసెంబరు 28: ది మచిలీపట్టణం కోఆపరేటివ్ అర్బను బ్యాంకు వారు బలహీనవర్గాల వారి నేపథ్యంగా చిలకలపూడి సెంట్రల్ పేర్ జూనియర్ కాలేజీ సొసైటీ సభ్యులు దెబ్బతిన్న రెండు మందికి సైకిళ్లు పంపిణీ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సభకు బ్యాంకు అధ్యక్షులు శ్రీ లోట లక్ష్మీ నరసింహుల్లు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా శ్రీ కె యస్. స్వామి, సహకార సంఘాల రిజినల్ ఆడిటింటు రిజిస్ట్రారు పాల్గొన్నారు.

బ్యాంకు కార్యదర్శి శ్రీ డి. పురుషోత్తం సభా నిర్వహణం చేసిన విదుపు. బందరు సహకార సంఘాల అధికారి శ్రీ పి. వి. యస్ నారాయణరావు సహకార పతాకం ఆవిష్కరించారు. శ్రీ యమ్. శ్రీనివాసులు, శ్రీ దుర్వాసుల పుల్లయ్య, శ్రీ చలా సీతారామశాస్త్రి, పాలకవర్గ సభ్యులు శ్రీ కె రామచంద్రరావు నిర్వహించారు. ప్రతినిధి శ్రీ కె. కృష్ణారావు ప్రసంగించారు.

అనంతరం శ్రీ స్వామి సైకిళ్లు పంపిణీ చేశారు. బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. (వి)



దినఫలం

29-12-1984 శనివారం శక సం. 1906 — పుష్యం — 8

* మేషం : క్రితం కొన్ని దినాలకన్నా దన, వస్తుసేకరణయందు, వ్యాపారమందు అనుకూలం. ఉద్యోగరీత్యా మీకు అనుకూలదినం.
* వృషభం : ఉద్యోగాన్వేషణకు సదవకాశాలుంటాయి. కుటుంబానందానికి, ఆరోగ్య మందలివృద్ధికి, ఆశించినదనం సమయానికి అందటం గమనించగలరు.
* మిధునం : ఎవరో ఏమో చేస్తారనీ, మేలు కలుగుతుందనీ ప్రొద్దంతా పోగొట్టుకున్నారు. వ్యర్థ ప్రయాణాలలో దినం గడుపనున్నారు. శుభం జరుగవలసినది తప్పిపోవచ్చు.
* కర్కాటకం : మాటకు విలువ పెరగటం, సభాసత్కారానికి అవకాశం, సజ్జనమైత్రి రాజకీయమార్గాన ప్రగతికి అనుకూలదినం.
* సింహం : ఇకనుండి, ముఖ్యంగా ఈ దినమందు ఆరోగ్యరీత్యా జాగ్రత్తపడుట అవసరం. వ్యవహారం ఏదయినాకంటే సామరస్యంగా పరిష్కారం కాగలదు.
* కన్య : బంధుమిత్రులు యింటికి రాగలరు. శుభకార్యాన్నిగూర్చి సంభాషించు అవకాశ మున్నది. కోర్టు వ్యవహారాలందు ఎంత జాగరూకత వహిస్తే అంత మంచిది.
* తుల : వ్యాపారమార్గాన యిబ్బందు లేర్పడనున్నవి. బాయింటు వ్యాపారమయిన మాటమాట పట్టింపులు రావచ్చు. జాగ్రత్త పడాలి.
* వృశ్చికం : మిత్రుల వలనగాని, పరిచితులవలనగాని, కుటుంబ సభ్యులవలనగాని, గౌరవాభ్యుదయాలవలనగాని మీకు మేలు కలిపించి అంతస్థు పెరిగే మార్గమున్నది.
* ధనుస్సు : గ్రహిందండి ఆస్తి వ్యవహారాలందు మాట పట్టింపులు రావచ్చు. సంఘంలో బహు మెలకువతో ప్రవర్తించవలసిన సమయం. ఆరోగ్యరీత్యా కూడా జాగ్రత్త పడాలి.
* మకరం : ఎవరేమనుకున్నా మీ పంథాను వివిధ రంగాలలో మార్చుకోండి. రాజకీయంగా మీ మాటకు విలువ పెరుగుతుంది. గౌరవ ప్రతిపత్తికి లోటురాదు.
* కుంభం : అధికారమందు అభివృద్ధి. వృత్తియందు గౌరవం. చేతికందవలసిన ద్రవ్యం సమయానికి అందటం. ప్రచారంగంలో ప్రతిభ రాణించటం గుర్తించగలరు.
* మీనం : అప్రయత్న ధనానుకూలత గలదు. గృహనిర్మాణ కార్యక్రమం చేపట్టి మేలు పొందనున్నారు. స్థితి పెంపుచేసికొనుటకు అవకాశమున్నది. గమనించి మెలగండి.

—విద్వాన్ కోటు సత్యరంగయ్యశాస్త్రి

37 ఏళ్లుగా అధికారులు చూడని వీరారెడ్డిపల్లె

అలేరు, డిశంబరు 28 : అలేరు తాలూకాలో శ్రీనివాసపురం పంచాయతీలోని వీరారెడ్డిపల్లి గ్రామపంచాయతీ క్రింద ఉన్నది. మెదక్ జిల్లా సరిహద్దుల్లో అడవి మధ్యనగల ఈ పల్లెలో 38 ఇళ్లున్నాయి జనసంఖ్య 260. 37 సంవత్సరాల నుంచి అలక్ష్యానికి గురవుతున్నదీ పల్లె.

వీరారెడ్డిపల్లి గ్రామ సర్పంచు యాదగిరి గుట్టలో పనిచేయడం వల్ల గ్రామసభలెప్పుడెక్కడ జరుగుతాయో తనకు తెలియదని ఆ గ్రామ పంచాయతి సభ్యుడు తెలిపాడు ఇంతవరకు ప్రభుత్వాధికారులెవరూ తమ గ్రామాన్ని దర్శించలేదని. విద్యాసౌకర్యాలు పొత్తిగాలేక నాగరక ప్రపంచానికి దూరంగా ఎంతకాలం మా జీవనం అని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

ప్రభుత్వం తక్షణమే తమ గ్రామంలో పాఠశాలనిర్మాణం చేయాలని బడిహీనవర్గాల సంక్షేమ పథకాలు చేపట్టాలని గ్రామీణులు శ్రీయుతులు కొండలక్ష్మీపతి, బాలయ్య, ముత్యాలప్ప విజ్ఞప్తి చేశారు ఈ విషయాన్ని గనుల శాఖామంత్రి శ్రీ ఎం. నరసింహులు, నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి, అలేరు సమితి అధ్యక్షులు శ్రీ వి.

కూడేరుసమితిచెరువులరిపేరీకి మోరీలు కట్టడానికి 418వేలు

అనంతపురం, డిసెంబర్ 28 : అనంతపురంజిల్లా ఆదేయ పంచాయితీసమితి సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ యం. వి. రంగారెడ్డి అధ్యక్షతన నవంబరు 30న జరుపబడినది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దారుణంగా హత్యగావింపబడి దివంగతులై వందులకు సమితి సభ్యులు అమె ఆత్మ శాంతికొరకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించడమైనది.

జిల్లాకలెక్టరు ఆదేశంమేరకు ప్రతి గ్రామ పంచాయితీ హేండుపంపు నిర్వహణ కోసం ప్రతినెల రు. 5.00 మేరకు పంచాయితీసమితికి అయాగ్రామ పంచాయతి నిధులనుండి కట్టవలసినదిగా ఇచ్చిన ఆదేశాన్ని సర్వసభ్య సమావేశం కూలంకషంగా చర్చించినమీదట ఆ బిడ్డను కలెక్టరు జిల్లా నిధులనుంచి భరించవలసినదిగా కోరుతూ తీర్మానించినారు.

పంచాయితీసమితి పరిధిలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నందున ప్రభుత్వంవారు పశు సంతతి పోషణార్థమై ప్రతినెలకు 1000 మెట్రిక్‌టన్నుల పశుగ్రాసం రైతులకు ఉచితరీతిగా సరఫరా చేయవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానింపబడమైనది.

పశుగ్రాస విత్తనాలు ప్రస్తుతము రైతులకు ప్రమాణం పద్ధతి మూలకంగా సరఫరా చేస్తున్నది. తీవ్ర అనావృష్టి కారణాలదృష్ట్యా సరఫ విత్తనాలు ఉచితంగా రైతులకు సరఫరా చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానింపబడమైనది.

మండలాభివృద్ధి అధికారి శ్రీ సి. ఎ. కృష్ణమూర్తి కడపు పనులకై రూ. 1.25 లక్షలు చెరువు మరమ్మత్తులకై క్రొనిసియల్ బ్యాలెన్సు పథకం క్రింద రూ 2.93 లక్షల మోరీలు కట్టుటకు జిల్లాకలెక్టరు మంజూరు చేసినారు సభ్యులకు తెలుపబడమైనది. (వి)

శాతవాహన గ్రామీణ బ్యాంకు శాఖలకు ప్రారంభోత్సవం

కరీంనగర్, డిసెంబరు 28 : కరీంనగర్ జిల్లా కాయింట్ కలెక్టరు శ్రీ హెచ్. ఆర్. రామచందర్ పెద్దపల్లి తాలూకాకు చెందిన ఓదెల, కాలనూడు గ్రామాలలో శ్రీ శాతవాహన గ్రామీణబ్యాంకు శాఖలకు ప్రారంభోత్సవం చేసి, చేతప్రజలకు రుణపత్రాలు అందజేశారు. బ్యాంకురుణాలను సద్వినియోగంచేసుకుని వికాసంలో తరిగి చెల్లించాలని గ్రామీణులకు అయన సలహా ఇచ్చారు. బ్యాంకు శాఖ మేనేజర్ శ్రీ టి. రామమోహన్‌రావు తమ ప్రసంగంలో తమ బ్యాంకు గత 9 నెలల కాలంలోనూ రూ. 1.1 కోట్లు దరావత్తులు సమీకరించిందని, ఇలాంటి వర్గాలవారికి రూ. 70 లక్షల మేరకు రుణాలు సమకూర్చి చేసిందని అన్నారు. శ్రీ టి. ముకుందరెడ్డి, శ్రీ టి. మల్లారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

తోళ్ల అక్రమరవాణా సమాచారం ఇస్తే బహుమతి

హైదరాబాద్, డిశంబరు 28 : కప్పకాళ్ళు, పాములోలు, సముద్ర జీవులు మొదలైనవాటి అక్రమ వ్యాపారం, అక్రమ రవాణా వివరాలను, వన్యమృగాలు, రణతాత కప్పలు, అన్నిజాతులకు చెందిన పాములు, పక్షులు, సముద్రపు జీవుళ్లు, మొదలైన నిషేధిత జంతువులను

పురాణ ప్రవచకులు శ్రీ సీతారామా చార్యులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిశంబరు 28 : కార్తిక మాస సందర్భంగా 17వ తేదీవరకు స్థానిక రవీంద్ర నగర్‌లోని హరిహర దివ్య క్షేత్రంలో కార్తిక పురాణ, భాగవత ప్రవచనం జరిగింది. యాభయి రోజులుగా జరిగిన భాగవత పురాణం రుక్మిణి కళ్యాణంతో ముగిసింది.

శ్రీ కృష్ణావతార హేతువు సుందరుక్మిణి కళ్యాణం వరకుగల అనేక ధర్మ రహస్యములను ప్రముఖ పండితులు శ్రీ మాన్ కాంచి సీతారామాచార్యులు పురాణ ప్రవచనంలో నిత్యమూ వివరించారు. భారతీయ సాహిత్యం సంకేత ప్రధానమైనదని, వేదములు జ్ఞానరాశులని ఉద్ఘాటించారు.

పురాణ పఠనం, ప్రవచనం, శ్రావణంల ద్వారా ఆత్మోద్ధీప్తి కల్గుతుందని అయన పేర్కొన్నారు. హరిహర దివ్యక్షేత్ర ప్రధాన కర్తలు శ్రీ బావరి గోపాలకృష్ణమూర్తి, శ్రీ దిగిశ రామారావు శ్రీ తెరువు సూర్యనారాయణ మూర్తి శ్రీ ఆకారపు వారిని సత్కరించారు. ప్రవచన మహాత్మ్య గురించి క్షేత్రానికి సందర్శకుడు శ్రీ దత్త ప్రసాదు ప్రసంగించారు.



తెచ్చినరాయి పోయిందిగానీ చెరువుకు రివిట్ మెంటులేదు

ఉప్పెనవచ్చి 8 ఏళ్లయినా దుస్థితిపోని కేంబెల్ పేట

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు అత్యంత సమీపంలో సముద్ర తీరగ్రామమైన కేంబెల్ పేట 1977 నవంబర్‌లో వచ్చిన ఉప్పెన తుపానులకు మొత్తం గ్రామాన్ని తుడిచిపెట్టుకు పోయింది పెయ్యి జానకి (నీరంతా మత్స్యకారులే) నివశించే 250 గృహాలు మచ్చుకు కూడా లేకుండా పోయినా యిది ఒక గ్రామమని చెప్పుకోవడానికు ఒక రాళ్ళరాశి మాత్రమే మిగిలింది మత్స్యకారులకు పంచిన గృహాలతోపాటు చేపలుపట్టేసాధనాలు వలలు పడవైరా అంతా సముద్రంలో కలిసిపోయాయి

అప్పట్లో ఈ గ్రామంలోనివారికి తీరానికి 3 కిలోమీటర్ల యివతలగా పక్కా గృహాలు ఒక పాఠశాల. ప్రమాద సమయంలో ఎంత దాటుకునేందుకు ఒక చెట్టుకు కూడా నక్కలేదు.

ఆ తరువాత శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి, కృష్ణా కలెక్టరుగా వచ్చి ఈప్రాంతం నిదానముగా అభివృద్ధిమైన మంచినీటి చెరువును త్రవ్వించి రాదారు కేంద్రదంమీదుగా పోయే పంటదోడినుండి ఈ కొత్తగా చెరువుకు మంచినీరు సప్లయి చేయించేందుకు పథకం రూపొందించి చెరువుకు రాతితో రివిట్‌మెంటు కట్టించేందుకుకూడా అవుసరమైన రాయినికూడా సైక్లోనవంతు నుండి ఖర్చు చేసి తెప్పించి వేశారు. శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి వెళ్ళిపోయాక ఈ చెరువు సంగతిని ఎవరూ పట్టించుకొనక పోవడమే గాక, రివిట్‌మెంటుకు తోలించి వేసిన రాళ్ళనుకూడా ఎలుకులపడి గలబాడు జరిపించడం జరిగిపోయింది. యిక చెరువు నిర్లక్ష్యం చేశారని విచ్చారు.

నిత్యం వెనుకబడిన తరగతులకుచెందిన ఈ మత్స్య కార్మిక కుటుంబాల మహిళలు ఎండాదిలోని నాలుగు నెలలు మంచినీటికి యితరుల యిండ్లదు పోయి యాచించటం మామూలయింది. ఈ పరిస్థితి గమనించిన మత్స్య కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ సంగాని శేషగిరిరావు, కలెక్టరు శ్రీ కె హరినారాయణ దృష్టికి ఈవిషయం తేవటం, కలెక్టరు ఆ చెరువు పని పూర్తి అయ్యేవరకూ ఆ చెరువునుండి ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరిని పంపుచేసి తద్వారా ఆ గ్రామానికి చెరువు పదరం పూర్తి అయ్యే వరకూ ఏర్పాటు చేశారు ఈ కలెక్టరు కూడా బదిలీ కావటంతో ఈపదకం వేసిన రకు వెట్టిచేసి, పలుకుబడిగలవాడు ఈ ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం మరో గ్రామానికి తరలింపు ప్రయత్నం చేశారని సన్నాహాలుకూడా చురుగ్గా జరుగుతున్నట్లు తెలిసి ఈ ప్రాంతీయులు ఆందోళన చెందుతున్నారని శ్రీ శేషగిరిరావు చెప్పారు

అలహీన వర్గాలకు చెందిన ఈ మత్స్యకారుల విషయంలో ప్రభావాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులపై వత్తిడి తెచ్చి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

పిడుగు రామలింగయ్య

మద్రాస్‌లో లిథువేనియన్ నృత్య ప్రదర్శన

మద్రాసు, డిశంబరు 28 : అంతర్జాతీయ భాషా నాట్యిం౧న లిథువేనియన్ జానపద సంగీత - నృత్యసంస్థ "సుతారిటిన్" యిటీవల మద్రాసులో యిచ్చిన ప్రదర్శన బహుళంగా ప్రేక్షకుల మన్నన పొందింది. 28 మంది సభ్యులుగల యీ బృందం రెండు దాదాపుమాట భారతదేశంలో పర్యటిస్తోంది. శ్రీలంక కలకత్తా మద్రాసుల్లో ప్రదర్శన లిచ్చింది.

ఈ బృందానికి లిథువేనియా రాజధాని విల్నియస్ నగర డిప్యూటీ మేయర్ వి. పెట్రోవిచ్ నాయకత్వం వహించారు.

ఎన్నదగిన జానపద సంగీత - నృత్య సంపదకల లిథువేనియ చెట్టిన పేరు.

లిథువేనియా భాష 'ప్రోటో-యిండో-యూరోపియన్' భాషల పుట్టనను ఇంకా యీనాటికి మిగుల్చుకుంది. ఇది సంస్కృత భాషకు సమీపంగా వుంటుందని దాదాపు పాతికేళ్ళ క్రితం ఆచార్య ఎక్కిరాల భరద్వాజ తదితర పెద్దలూ ఈ జన్మదిన మహోత్సవంలో పాల్గొన్నారు.

హైదరాబాదు, భాపట్లా, ఒంగోలు, నందిగామలకు చెందిన సభ్యులు శ్రీ సిద్ధిరాజు భక్తమండలి వారి సహకారంతో, స్థానిక శ్రీ సాయి కరుణాలయం కార్యనిర్వాహకులు అధ్యక్షులు శ్రీ యం. కృష్ణమూర్తి సభలో సమీక్షలు జరిపారు. అనంతరం పేద దరిద్రస్తులు వస్త్రాలు పంపిణీ.

పోటీలో ప్రథమ స్థానంలో గెలిచిన నాటికకు రు 1116, రెండవ బహుమతి రు 780 ఒక షీల్డు బహుకరిస్తారు. వివరాలకు కార్యదర్శిపేర ఉత్తరాలు ప్రత్యుత్తరాలు నడపారి. (వి)

గ్రామాభివృద్ధి అధికారుల గోడు

నిజామాబాద్, డిసెంబర్ 28: గ్రామాభివృద్ధి పథకాలను సిద్ధంచేసిన తరువాత ప్రత్యామ్నాయంగా కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాభివృద్ధి అధికారులకు జిల్లాలకు వచ్చిన అలవెన్సులను చెల్లించవలసి చెల్లించనట్లు నిజామాబాదు జిల్లా గ్రామాభివృద్ధి అధికారుల సంఘ అధ్యక్షులు శ్రీ టి. హన్మంత్ రెడ్డి తెలిపారు.

జనవరి ఎడోతేది నుండి అక్టోబరు నుప్పైఒకటి వరకు కామ రోజు నిర్వహించే కార్యక్రమాలతోపాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాలను కూడా అదనంగా నిర్వహించామని, తమకాలంలో పన్నులు నూటికి నూరుశాతం వసూలు అయ్యాయని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కూడా కక్షి వంచన లేకుండా కృషి చేశామని, కాని తమకు అదనంగా చెల్లిస్తామన్న డబ్బు మాత్రం ఇంతవరకు అందలేదని శ్రీ రెడ్డి విస్పారు. ఇదేవిధంగా విధులను నిర్వహించిన తమ తోటి వి.డి.వో. లకు ఇతర జిల్లాలలో ఎనాడు డబ్బు చెల్లించారనికాని తమకు ఇంతవరకు అందజేయలేదని జిల్లా సందర్శనకు వచ్చిన కేబినెట్ మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌కు నైతం తెలిపామని. అదే విధంగా జిల్లా కలెక్టరు నైతం నివేదించామని కాని ఫలితం శూన్యమని శ్రీ రెడ్డి అన్నారు. వెంటనే తమకు రావలసిన అలవెన్సులు వెంటనే చెల్లించే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని ఆయన కోరారు. (వి)

మెషిన్ స్టీపర్లపై విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 28 : హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రెండు "మెషిన్ స్టీపర్స్" కొన్నట్లు అవి 40 మంది చేసేపనిని సులభంగా తొందరగా చేయగలవని పత్రికలలో వచ్చిన వార్తపై బాలాపూర్ మజ్దూర్ సంఘం నిటీ కౌన్సిల్ నాయకులు శ్రీ కృష్ణమూర్తి విమర్శించారు. ఆసలే నిరుద్యోగం తాండవిస్తున్న ఈ రోజుల్లో మనుషులకు బదులుగా మెషీనులను వాడటం సరియైనదని అన్నారు. వారు త్వరలో ప్రభుత్వాన్ని ఈ విషయంలో కదిలిస్తామని అన్నారు.

జనవరిలో బాలసంస్కృత సమ్మేళనం

హైదరాబాద్, డిశంబరు 28: రామంతపూరంలోని భారతీయ విద్యా వికాస సమితి ఆధ్వర్యంలో బాల సంస్కృత సమ్మేళనం రామంతపూరంలో జనవరి 11, 12, 13 తేదీలలో జరుగుతోంది. యావద్భారతం నుంచి పలువురు సంస్కృత విద్యార్థులు పాల్గొంటారు.

బాలల కవి సమ్మేళనం, గోష్ఠులు, ఉపన్యాసాలు, క్విజ్‌లు, శిక్షణ శిబిరాలు జరుగుతాయి. సంస్కృతంలో బాల సాహిత్య ప్రదర్శనం, సంస్కృతంలో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

అక్కిన్ లేబరేటరీ యజమాని శ్రీ ఎ. రంగారావు, అడిషనల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. శ్రీనివాసరావు, లక్ష్మి ఆటో వైనాన్స్ కార్పొరేషన్ యజమాని శ్రీ ఎస్. వి. గుప్త సభ్యులుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

సమ్మేళనం విజయవంతం కావడానికి సంస్కృతాభిమానులందరూ సహకరించాలని, ప్రతినిధులుగా పాల్గొనగోరేవారు 25 రూపాయలు ప్రతినిధి చందా పంపాలని భారతీయ విద్యా వికాస సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ హనుమంతరావు, కార్యదర్శి డాక్టర్ ఎ. ఎస్. వంగేశ్వర్ కోరుతున్నారు.

రొద్దం హనుమంతరావు స్మారక నాటికల పోటీ

అనంతపురం, డిసెంబర్ 28 : శ్రీ రొద్దం హనుమంతరావు స్మారక రాష్ట్రస్థాయి నాటికల పోటీలు అనంతపురంలో 1985 ఫిబ్రవరిలో జరుగుతాయి. జిల్లా హిత సాంస్కృతిక సంస్థలు పోటీలో పాల్గొనదలస్తే. డిసెంబరు 31 లోగా శ్రీ ఎ. నరసింహమూర్తి, కార్యదర్శి, లలిత కళా పరిషత్తు, అనంతపూర్ పేర దరఖాస్తులు పంపాలి.

పోటీలో ప్రథమ స్థానంలో గెలిచిన నాటికకు రు 1116, రెండవ బహుమతి రు 780 ఒక షీల్డు బహుకరిస్తారు. వివరాలకు కార్యదర్శిపేర ఉత్తరాలు ప్రత్యుత్తరాలు నడపారి. (వి)



శ్రీ శ్యామ్‌చరణ్ బాబా జన్మదినోత్సవం

నంద్యాల, డిశంబరు 28 : నంద్యాల సాయి కరుణాలయం వ్యవస్థాపకులు, శ్రీ సాయిబాబాను సందర్శ శ్రీ శ్యామ్‌చరణ్ బాబా 40వ జన్మదినోత్సవం ఈ నెల 12, 13 తేదీలలో స్థానిక శ్రీ బ్రహ్మానందేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో కన్నుల పండుగగా జరిగింది. శ్రీ కరిదీ రాయిదాబాబుగారు, శ్రీ చోడవరపు సాంబమూర్తి (హైదరాబాద్) శ్రీ బాపట్ల సేంగట పార్థసారథి (వెలుపుచర్ల) ఒంగోలు కట్టణ శ్రీ సాయిబాబా మందిరి వ్యవస్థాపకులైన శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజ తదితర పెద్దలూ ఈ జన్మదిన మహోత్సవంలో పాల్గొన్నారు.

హైదరాబాదు, భాపట్లా, ఒంగోలు, నందిగామలకు చెందిన సభ్యులు శ్రీ సిద్ధిరాజు భక్తమండలి వారి సహకారంతో, స్థానిక శ్రీ సాయి కరుణాలయం కార్యనిర్వాహకులు అధ్యక్షులు శ్రీ యం. కృష్ణమూర్తి సభలో సమీక్షలు జరిపారు. అనంతరం పేద దరిద్రస్తులకు వస్త్రాలు పంపిణీ అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

శ్రీ శ్యామ్‌చరణ్‌నాథ మహానీయులైన పెద్దలు అనేకులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

కుటుంబనియంత్రణం నిధులకై ఉపాధ్యాయుల విజ్ఞప్తి

కోవెలకుంట్ల, డిసెంబరు 28 : రాష్ట్ర ప్రభుత్వము నవంబరు 1 వ తేదీ నుండి ఉపాధ్యాయులకు ఉద్యోగులకు గ్రూపు ఇన్‌సూరెన్సు పథకం ప్రవేశపెట్టింది.

1-10-75 వ తేదీనుండి కుటుంబ నియంత్రణ పథకం మేరకు ఉపాధ్యాయుల నుండి నెలకు 10 రూపాయలు వంతున 31-10-84 వరకు వారి జీతములనుండి మినహాయించడం జరిగింది. అప్పటినుండి మినహాయించబడిన ఉపాధ్యాయులకు రు. 1200 అసలు, వడ్డీ కలిపి రు. 1600 నిధి జమయింది. ఈ మొత్తం ఉపాధ్యాయులు రెట్టింపు అవుతూనే చెల్లించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

1975 నుండి డి. ఎ. నుండి మినహాయించబడిన నిర్బంధ డిపాజిట్ పేర గల వంతులవారి చెల్లింపులు అనేక పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు అయా ఉపాధ్యాయులకు కాలపరిమితి తీరిన చెల్లింపబడుతున్నవి. అలాగే కుటుంబనియంత్రణ నిధులు చెల్లింపులోకూడ కొన్నిచోట్ల జరిగి కొత్తగా చేరిన ఉపాధ్యాయులను అయా అధికారులు దుష్ప్రశ్నలతో చెల్లింపవలసిన వైకం చెల్లింపక ఉపాధ్యాయులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ఇప్పటివరకు చెల్లింపని పి. డి. మొత్తాలు పొందవలసిన ఉపాధ్యాయులు రిటైరయి లేదా చనిపోయివున్నారు. కర్నూల్ జిల్లాలో దాదాపు అన్ని సమితులలో గల అనేక వేలమంది ఉపాధ్యాయులు ఈ పి. డి. మొత్తాలు పొందవలసి ఉన్నారు. కనుక జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు చెల్లింపవలసిన పి. డి. మొత్తాలు త్వరలో చెల్లింపవలసిన వారుగల నిధికల డి. ఎ. బు, అడిషనల్ పేమెంట్ ఇవ్వాలని 1-12-82 నాటికి 10, 15 సంవత్సరముల సర్వీసు అవుతున్నవారికి, వారి పూర్వపు ఇంక్రిమెంటు తేదీకి ఇంక్రిమెంటులు మంజూరు చేయాలని కర్నూలుజిల్లా ప్రాథమిక కన్వీనర్ శ్రీ ముత్తోజు వీరబ్రహ్మం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. (వి)



కూచిపూడి నాట్య కళను ప్రోత్సహించాలి

పామర్రు, డిశంబరు 28 : కూచిపూడి నాట్య కళను కూచిపూడి కళా నాట్యకారులను ప్రభుత్వం, ప్రజలు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని కృష్ణాజిల్లా అదనపు సెషన్స్ జడ్జీ శ్రీ వి. వి. రాఘవన్ ఉద్ఘాటించారు.

కీ. శే. బందా తనకలింగేశ్వరరావు సప్తదశ వర్ధంతి సభల సందర్భంలో కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రం వారు ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా శ్రీ రాఘవన్ పాల్గొన్నారు.

జిల్లా పౌరసంబంధాధికారి శ్రీ పి. ఎస్. ఎన్. రాజు, కళాక్షేత్రం కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్, ఆంజనేయులు, సమితి వి. డి. వో. శ్రీ పి. సూర్యనారాయణ మూర్తి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, శ్రీ ఎం. వి. సుబ్బారావు, శ్రీ వి. వి. జి. కృష్ణశర్మ ప్రభృతులు బందావారి కళాసేవను గురించి ప్రస్తుతించారు.

శ్రీ వై. కె. డి, ప్రసాదరావు వందన సమర్పణ చేసారు.

తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గుంటూరు తిరుమల ఆర్ట్స్ అకాడమి దర్శకులు శ్రీ మహంతాళి సూర్యనారాయణశర్మ శిష్యురాండ్రు కుమారి వి. శిరీష, కుమారి వి. మనస్వల తమ నాట్యంతో ప్రేక్షకుల హృదయాలను మైమరపించారు.

స్వయంగా మహంతాళి సూర్యనారాయణ శర్మ నట్టువాంగం చేయగా శ్రీమతి విజయలక్ష్మి గానానికి వయోలిన్‌పై పాగి వెంకటేశ్వర్లు, మృదంగంపై శ్రీ ఎస్. ఎల్. ప్రసాద్ ఉపకరించి సహకరించారు. తరువాత ఉపకారిణి హైస్కూలు అధ్యాపకులు విద్యార్థులు కలిసి ప్రదర్శించిన 'మెడ్డ అబ్బాయి' నాటికను ఎంతో సహజంగా, కళాత్మకంగా ప్రదర్శించారు. (వి)

ప్రజాతంత్ర విద్యార్థి సంస హెచ్చరిక

అనంతపురం, డిసెంబరు 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వము కడుపు ప్రాంత విద్యార్థులకు ఫీజులను రద్దుచేసినామని దాదాపు నెలరోజులక్రితం ప్రకటించింది. కానీ యింతవరకూ ఫీజులు రద్దుచేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వు ఏదీరాలేదు. అన్ని కళాశాలలోనూ, పాఠశాలలలోనూ ఇప్పటికే అన్నిరకాల ఫీజులను వసూలుచేస్తున్నారు. ఇప్పటికే భారంగా విద్యను కొనసాగిస్తున్న విద్యార్థులకు యిది మరింత భారమయింది.

విద్యార్థుల సమస్యలపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే అన్నిరకాల ఫీజులను రద్దు చేస్తూ జీవోను జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. లేకపోతే విద్యార్థులు మిలిటెంట్ ఆందోళనకు సమాయత్తమవుతారని ఈ సంస్థ హెచ్చరించింది.

పిల్లలమాసపత్రిక చందమామ 1985

బాలరంజని వెలువడింది...!

రంగురంగుల చిత్రం!

★

కథలు!

★

నీతియత్నాలు!

★

బొమ్మలకథ!

★

విజ్ఞానాన్ని పెంచే వ్యాసాలు!

★

ఇంకా చిన్న పిల్లలనీ (పెద్దవారిని-కూడా) అలరించే బొమ్మలు, శీర్షికలు, చింతలు, విశేషాలు!

ప్రతి పేజీ లోనూ రంగు రంగుల బొమ్మలు!

వెల 1.50 పైసలు

ఆంధ్రపత్రిక ప్రచురణ

కేంద్ర ప్రభుత్వ వ్యయం 48 నుంచి వంద రెట్లకు పైగా పెరుగుదల

న్యూఢిల్లీ, డిశంబరు 28:

కేంద్ర ప్రభుత్వం వ్యయం 1948 నుంచి 1984-85 నాటికి వంద రెట్లకు పైగా పెరిగింది. ఇది రూ. 400 కోట్ల నుంచి రూ. 42000 కోట్లకు చేరుకుంది ఈ కాలంలో ఆర్థిక మంత్రుల బడ్జెట్ ప్రసంగాల సంకలనాన్ని ఆర్థికశాఖ ప్రచురించింది. అందులో ఈ విషయం వెల్లడయింది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సాంఘిక, ఆర్థిక లక్ష్యాల సాధనకు బడ్జెట్ ద్వారా జరిగిన కృషిని దేశ ఆర్థిక చరిత్ర వివరిస్తోంది. ఈమిశ్రమ ఆర్థిక విధానం అనుసరించి సామాన్యుని జీవన పరిస్థితిని మెరుగుపరిచేందుకు 49 బడ్జెట్‌ల ద్వారా సాగినకృషి ఒకవద్దతిగా పాగినట్లు వ్యక్తం కాలేదని 537 పేజీల ఈ గ్రంథానికిరాసిన ఉపోద్ఘాతంలో ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ వివరించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజులలో ఆహారధాన్యోత్పత్తి తగినంతగా లేకపోవడం, విదేశాలనుంచి వాటిని దిగుమతి చేసుకోవాల్సిరావడం, వాటినెంతగా కలవరపరిచిందో శ్రీ ముఖర్జీ ఉపోద్ఘాతంలో గుర్తు చేశారు. ఇపుడు దేశం ఆహారోత్పత్తిలో దేశంలో స్వయం స్వయంపర్యాప్తిని సాధించిందని ఎన్నో ప్రాతిపదిక సౌకర్యాలు కల్పించబడటం, పారిశ్రామికంగా మంచి అభివృద్ధి సాధించడం వ్యవస్థనుమైన మార్పులు ఎన్నో జరిగాయని ఆయన అన్నారు.

విధానాల అమలులో, అభివృద్ధి సాధనలో ప్రధాన పాత్ర వహించే ప్రభుత్వానికి బడ్జెట్ రూపంలో నిర్వహించే పాత్ర ప్రముఖమైనదని అది 30సంవత్సరాల కిందట కన్నా ఇప్పుడు క్లిష్టమైందని ఆయన అన్నారు. పండితులకు, పరిశ్రమకారులకు, ప్రజలకు ఈ ప్రచురణ ప్రయోజనకరంగా ఉండగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ ఎన్నికలే రాష్ట్రానికి పునాది: ఎన్టీఆర్

అనంతపురం, డిశంబరు 28:

లోక్‌సభ ఎన్నికలలో తెలుగుదేశానికి ఎన్ని సీట్లు వస్తాయన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు "సాయంకాలం తెలుస్తుంది కదా తొందరు ఎందుకు" అని జవాబు ఇచ్చారు.

తెలుగుదేశం శాసనమండలి సభ్యుడు శ్రీ ఉమాశంకరరెడ్డి అంత్యక్రియలకు మొరంపల్లి గ్రామానికి వెళ్ళేముందు గాను ముఖ్యమంత్రి నేడు ఉదయం 8-30 గంటలకు ఇక్కడికి హైదరాబాదు నుంచి హెలికాప్టర్‌లో వచ్చారు. అయన యీ సాయంకాలం ఇక్కడికి తిరిగి వచ్చి, హెలికాప్టర్‌లో రాజధానికి వెళతారు. ముఖ్యమంత్రికి ఇక్కడి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి శ్రీ డి. నారాయణస్వామి. పార్టీ కార్యకర్తలు, అధికార అనధికారులు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు పత్రికలు వారితో మాట్లాడుతూ, తమ పార్టీ ఎంతగానో అభివృద్ధిని సాధించిందన్నారు. కన్న జరిగిన ఎన్నికలలో 66 నుంచి 70 కి పెరిగిందనుకు ముఖ్యమంత్రి తీవ్ర కోపం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలకు తమపై కుట్ర జరిగిందని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలోని నీడవారికి, అడుగువర్గం వారికి తమ పార్టీ అండగా ఉన్నదనీ, అందువలన వారికి ఇంతా ఎక్కువ సహాయం చేయడానికి నిశ్చయించుకున్నామనీ చెప్పారు.

ఇప్పటి పార్లమెంటు ఎన్నికలే రాష్ట్రానికి పునాది అని కూడా శ్రీ రామారావు తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన చెడుకు మరుసు సంఘటనలను గురించి ప్రశ్నించగా గాంధీభవనాలను అక్రమించే వారిపై కఠినచర్య తీసుకోగలమని అయన చెప్పారు. ఈ సంఘటనలకు తమపై కొందరు కుట్ర పన్నుతున్నారని తమకు తెలియని ఈ సంఘటనలకు తాము ఎలా బాధ్యులమవుతాం అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ఇతరుపక్షాలలో తెలుగుదేశం శాసనమండలి సభ్యుడు శ్రీ ఉమాశంకరరెడ్డి హత్యకు ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. అయన కుటుంబానికి తమపార్టి తరపున, 25వేలు విరాళం ఇవ్వాలని నిశ్చయించినట్లు కూడా అయన తెలిపారు.

శ్రీ రెడ్డి అంత్యక్రియలకు హాజరు కావడానికి ముఖ్యమంత్రి ఇక్కడ నుంచి కారులో మొరంపల్లి వెరుపు వెళ్ళారు. అక్కడినుంచి రాగానే హెలికాప్టర్‌లో హైదరాబాద్ వెడలారు. (పి)

గ్వాలియర్‌లో రిగ్గింగ్: వాజ్‌పేయి ఆరోపణ

న్యూఢిల్లీ, డిశంబర్ 28:

గ్వాలియర్ లోక్‌సభ నియోజక వర్గం పోలింగ్‌లో పోలింగ్ కేంద్రాల స్వాధీనం ఎన్నికల చట్టం ఉల్లంఘన రిగ్గింగ్ పెద్ద ఎత్తున జరిగాయని అక్కడి నుంచి పోటీ చేసిన బి. జె. పి. నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆరోపించారు.

పోలింగ్ రోజు గురువారం నాడు గ్వాలియర్ నియోజక వర్గం పరిధిలో పోలింగ్ కేంద్రాలలో తమ ఏజంటును కొడుతున్నా అక్కడి ప్రిసైడింగ్ అధికారి చర్య తీసుకోడానికి నిరాకరించారనీ, అ సంఘటన జరిగాక తాము అక్కడికి వెళ్ళగా చూచిన వారు కూడా అదే అన్నారని శ్రీ వాజ్‌పాయి తెలిపారు.

నవగామ్ ప్రాంతం మొరార్‌లో 18/35 నంబరు పోలింగ్ కేంద్రాన్ని బలవంతంగా స్వాధీనం చేసుకొని, తమ పోలింగ్ ఏజంటు శ్రీ చేత్‌రామ్‌ను కొట్టి పోలింగ్ కేంద్రం నుంచి బయటకు నెట్టివేశారని కూడా అయన అందులో ఆరోపించారు.

అక్కడ్లోని లక్ష్మీబాయి హయ్యర్ సెకండరీ విద్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఏజంటును కొడుతున్నా అక్కడి ప్రిసైడింగ్ అధికారి చర్య తీసుకోడానికి నిరాకరించారనీ, అ సంఘటన జరిగాక తాము అక్కడికి వెళ్ళగా చూచిన వారు కూడా అదే అన్నారని శ్రీ వాజ్‌పాయి తెలిపారు.

పోలింగ్ రోజున గొడవలు చేయడం నిషిద్ధమే అయినా తాము వెళ్ళిన అనేక పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో గుంపులు తమకు వ్యతిరేకంగా నినాదాలు చేశాయనీ, అధికారులు అరికట్టారింపలేక పోయారని శ్రీ వాజ్‌పాయి అన్నారు. ఓటర్లను గుర్తు వేసే పేనా కూడా తుడిస్తే పోయేదేనన్నారు.

దొంగఓట్లు వేసిన వారిని గుర్తించి తమ పార్టీ ఏజంట్లు సవాలుచేసి, ప్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా వాటిని చాలా సందర్భాలలో పట్టించుకోకుండా జరగబోదని, అలా దొంగఓట్లు వేసిన వారిని పోలీసులు అరెస్టు చేయలేదని కూడా అయన తమ ఫిర్యాదులో వివరించారు.

పోలింగ్ రోజున నినాదాలు చేయడం నిషిద్ధమే అయినా తాము వెళ్ళిన అనేక పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో గుంపులు తమకు వ్యతిరేకంగా నినాదాలు చేశాయనీ, అధికారులు అరికట్టారింపలేక పోయారని శ్రీ వాజ్‌పాయి అన్నారు. ఓటర్లను గుర్తు వేసే పేనా కూడా తుడిస్తే పోయేదేనన్నారు.

రిగ్గింగ్ వాజ్‌పేయి ఫిర్యాదు

న్యూఢిల్లీ డిశంబర్ 28:

గ్వాలియర్ లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి నాయకుడు శ్రీ వాజ్‌పేయి బూత్‌ల అక్రమణ, రిగ్గింగ్ ఎన్నికల చట్టం ఉల్లంఘన జరిగినట్టు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

దక్షిణ నియోజక వర్గంలో పోలింగు జరుగుతు ఉన్నప్పుడు హెలికాప్టర్ ద్వారా వైసుండి కాంగ్రెస్ (ఐ) ఎన్నికల గుర్తుతో, కాంగ్రెస్ (ఐ) అభ్యర్థికి ఓటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసే కరపత్రాలు ప్రజలకి విసరబడినట్టు అయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

నగరంలో ఒక బూత్‌ను స్వాధీనం చేసుకుని తన ఎన్నికల ఏజెంటు శ్రీ చేత్‌రాంను కొట్టి బూత్ బైటికి విసిరి వేశారని కూడా అయన తెల్పారు.

కాంగ్రెస్ ఎంపి కురీల్ మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

కాంగ్రెస్(ఐ) ఎం.పి. శ్రీ హ్యారేలాల్ కురీల్ గురువారంరాత్రి ఇక్కడ మరణించారు. అయన వయస్సు 48 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు అవగుడు కుమార్తెలు ఉన్నారు.

సిటీ కాలేజీలో హైదరాబాదు నియోజకవర్గం ఓట్లు లెక్కింపు.

పులివెందులవద్ద సర్పంచ్ కాల్చివేత

హైదరాబాద్, డిశంబరు28:

కడపజిల్లా చింతలపూతూర్ సర్పంచును ఈ ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పులివెందుల దగ్గర కాల్చివేసారు.

సింహాద్రి పురంలో జరుగుతున్న రీపోలింగ్‌ను చూడటానికి సర్పంచ్ వెడుతు ఉండగా ఈదుర్ఘటన జరిగింది. సర్పంచ్ తెలుగుదేశంపార్టీకి గట్టి మద్దతుదారుడు.

120 ఏళ్ల వృద్ధుని ఓటు

భద్రాచలం పార్లమెంటరీ నియోజక స్థానంలోని నెర్గి పాక గ్రామంలో అయిదు గురు అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

హైదరాబాదు నియోజక స్థానంలో లంగర్ హౌస్ పోలింగ్ కేంద్రంలో అద్దరు అంధ స్త్రీలు, ఒక అంధుడు ఓటు చేశారు కోకాపేటలో 115 ఏళ్ళ స్త్రీ ఓటు చేసింది.

విజయవాడలో ఎటువంటి ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో లేదని తెలిసి ఆశ్చర్యపోయారు. విజయవాడ మేయర్ శ్రీ లంకా గోవిందరాజు పేరు కూడా జాబితాలో లేక ఓటు చేయలేక పోయారు. జాబితాలో పేర్లులేనివారిలో కొందరు పాత్రికేయులు కూడా వున్నారు. చిత్రమేమి టంటే వీరంతా అసెంబ్లీ నియోజకవర్గాల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చేసిన వారే.

ఓటుహక్కు నియోజకస్థానంలోని నగరిలో ఒక బాలెట్ పెట్టెను దుండగులు నదిలోకి విసిరివేశారు.

అనంతపురం నియోజకస్థానం యాగికిలో రెండు పోలింగ్ కేంద్రాల నుంచి దుండగులు అరు బాలెట్ పెట్టెలను ఎత్తుకుపోయారు.

విజయనగరంలో అత్యంత వృద్ధుడైన 120 ఏళ్ళ శ్రీ రామస్వామి ఉదయాన్నే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయనకు కారులో తీసుకువచ్చి పోలింగ్ కేంద్రంలోకి మోసుకుపోయారు.

నెల్లిమర్ల పరిధి రామిక కార్మికులు నివసించే ప్రాంతాల్లో 80 శాతం దాకా ఓట్లు పోయాయి.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబరు 28:

హైదరాబాదు మార్కెట్‌లో నేడు ఈ విధంగా వున్నాయి

కిరాణా	
మసూరి పాతది	రు. 400.00
కొత్తది	రు. 300.00
హంస కొత్తది	రు. 255.00
పాతది	రు. 240.00
తొన్నలు తెల్లవి	రు. 250.00
పిత్తవి	రు. 145.00
ముక్కలు తొన్నలు రకరకాలవి	రు. 120.00
నాగుడు	రూ. 130.00
పప్పులు	రు. 148.00
జీడిపప్పు	రు. 315.00
పసుపు	రు. 255.00
అముదాలు	రు. 530.00
నువ్వులు	రు. 825.00
ఎనుపుకొయ్యలు పొట్టివి	రు. 1450.00
ఎండుమిరపబొడుగువిడు	రు. 1510.00
లావుది	రు. 825.00
ఉల్లిపాయలు	రు. 97.00
ధనియాలు	రు. 510.00
చింతపండు	రు. 1550.00
పిల్లం	
అనకాపల్లి రకం	రు. 360.00
బారగాయలు 10 కేజీల ధర	
హిప్పాంగింజ్:	
బంగాళదుంపలు	రు. 15.00
ఉమాటాలు	రు. 14.00
బెండకాయలు	రు. 20.00
వంకాయలు	రు. 15.00
పచ్చిమిర్చి	రు. 25.00
గోధుమ:	
మాదన్నపేట:	
బంగాళదుంపలు	రు.
ఉమాటాలు	రు. 15.50
బెండకాయలు	రు. 18.00
వంకాయలు	రు. 18.00
పచ్చిమిర్చి	రు. 30.00
పట్టిమండి:	
బంగాళదుంపలు	రు. 13.00
ఉమాటాలు	రు. 12.00
బెండకాయలు	రు. 25.00
వంకాయలు	రు. 25.00
పచ్చిమిర్చి	రు. 50.00
పండ్లమార్కెట్ ధరలు:	
యాపిల్ (100)	
మహారాజా	రు. 70.00
రాయల్ డిలిషియస	రు. 120.00
ద్రాక్ష కిలో.	
అంబల్ షాహి	రు. 4.00
అరటిపండు గెల	రు. 20.00
మోసంబి (100)	రు. 45.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, డిసెంబరు 27:

వెండి అరంగుధర	రు. 3705.00
ముగింపు ధర	రు. 3690.00
స్టాండర్డ్ బంగారం	రు. 1965.00
ముగింపు ధర	రు. 1965.00
22 కారట్ల బంగారం	రు. 1801.00
ముగింపు ధర	రు. 1801.00

న్యూఢిల్లీ, డిశంబర్ 28:

శ్రీమతి గాంధీ హంతకుడు సత్వంత్ సింగ్‌కు డాక్టర్ మనోహర్ లాహియా ఆస్పత్రిలో రెండవ సారి ఆపరేషన్ జరిగింది. ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మెడ్నుముక వద్దనే దిగువన తూటాను తొలగించడానికి ఈ ఆపరేషన్ జరపవలసింది.

రాష్ట్రంలో తెలుగుదేశం విజయం

విజయవాడలో శోభనాద్రీశ్వరరావు



తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు విజయవాడ నుంచి తన సమీప కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీమతి చెన్నపాటి విద్యపై 28 వేల ఓట్ల మెజారిటితో విజయం సాధించారు.

మొత్తం ఓట్లు 864150
పోలైన ఓట్లు 63349
చెల్లని ఓట్లు 9579
కన్నా వెంకటేశ్వరరావు (ఇండి) 587
క్రిస్తు భగవాన్ దాస్ నేతల (ఇండి) 906
కొత్తగుండ్ల వెంకట గురునాథరావు (ఇండి) 2010
గుగులోతు దాలాజీ (ఇండి) 3035
వాసాల పూర్ణచంద్రరావు (ఇండి) 6283
చెన్నపాటి విద్య (ఇండి) 289579

చొక్కారావు గెలుపు

కరీంనగర్‌లో కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ జె. చొక్కారావు ఎన్నికయ్యారు. ఆయన 56 వేల వోట్ల మెజారిటితో తమ సమీప ప్రత్యర్థి, ఎన్.డి.పి ఐ. సంస్థాపక అధ్యక్షుడు డా. ఎం. చెన్నారెడ్డిని ఓడించారు.

కరీంనగర్ నుంచి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ జె. చొక్కారావు (ఎన్. డి. పి. ఐ)కి చెందిన తమ సమీప ప్రత్యర్థి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిపై 78,607 ఓట్ల మెజారిటితో గెలుపొందారు.

మొత్తం ఓట్లు 8,36,463
పోలైన ఓట్లు 496 108
చెల్లని ఓట్లు 13 776

కాట్లా వెంకటేశం (ఇండి) 2004
కోమటిరెడ్డి అనంతరెడ్డి ఇండి 18190
గజాగి అనందం (ఇండి) 14794
గజులగోపాలరెడ్డి (ఇండి) 6668
గుర్రం రాజేశ్వరరెడ్డి (ఇండి)11592
ఎం. చెన్నారెడ్డి (ఇండి) 164740
జువ్వాడి నరసింహ మోహన్ రావు (ఇండి) 1811
జువ్వాడి చొక్కారావు (కాంగ్రెస్.ఐ) 2,45,607
కడ్డు రవీందర్‌రెడ్డి (ఇండి) 1513
కడ్డు చిన్నారెడ్డి (ఇండి) 6811
కూనం గంగాధర్ (ఇండి) 1 31
శ్రీపురం నాలయ్య (ఇండి) 1810.

నర్సాపూరు

నరసాపురం నుంచి తెలుగుదేశం అభ్యర్థి శ్రీ టి. హెచ్. విజయకుమార్ రాజు తమ సమీప కాంగ్రెస్ (ఐ) ప్రత్యర్థి శ్రీ ఎ. సుభాష్ చంద్రబోస్‌పై 70 వేల వోట్ల మెజారిటితో గెలుపొందారు.

